పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ఎస్సీ ఎస్టీ గృహాలకు
# పీఎం సూర్య ఘర్ యోజన వెలుగులు

## సోలార్ ప్యానల్స్ అమరిక కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం రూరల్, ఫిబ్రవరి 16 (ప్రభాత వార్త) :రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాల గృహాలలో విద్యుత్ వెలుగులు నింపేందుకు పీఎం సూర్య ఘర్ యోజన పథకం కింద ఉచితంగా సోలార్ ప్యానల్స్ అమరికకు పూనుకున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఎస్సీ ఎస్సీ వర్గాల గృహాలకు పీఎం సూర్య ఘర్ పథకం కింద నూరు శాతం సబ్సిడీతో అమలు చేస్తున్న సోలార్ ప్యానల్స్ అమరిక కార్యక్రమాన్ని సోమవారం జిల్లాలో మొట్టమొదటిగా తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, దీనిలో భాగంగా పీఎం సూర్య ఘర్ యోజన పథకం ద్వారా మరొక సంక్షేమాన్ని నూరు శాతం సబ్సిడీతో అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా చర్యలు తీసుకున్నామన్నారు. గత ఒకటిన్నర సంవత్సరంగా జిల్లాలో ఉన్న కుటుంబాలకి సబ్సిడీపై సోలార్ ఎనర్జీని పియం సూర్య ఘర్ ద్వారా ప్రతి ఇంటికి సబ్సిడీతో ప్యానల్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నామన్నారు. వారు వినియోగించుకున్న విద్యుత్ పోను గ్రిడ్ కు అందించిన దానికి మిగిలిన మొత్తాన్ని వారి ఖాతాలో జమ చేయడం కూడా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మన జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 5 వేల గృహాలకు మాత్రమే కనెక్షన్లను ఇచ్చామన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు నూరు శాతం సబ్సిడీపై ఈ ప్రాజెక్ట్ అమలులో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలో తొలి విడతలో సుమారు 22,855 ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు రూ.260.18 కోట్ల రూపాయలు విలువ కలిగిన 2 కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ అమర్చడం జరుగుతుందని తెలిపారు. 60 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ ద్వారా సబ్సిడీ అందిస్తున్నదని, మిగిలిన మొత్తం ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వడం జరుగుతుందన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 8,403 మంది ఎస్సీ, ఎస్టీ కుటుంబాల లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, వీరిలో తొలి విడతగా 3,273 కుటుంబాలకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మిగిలిన 6,546 కుటుంబాలకు దశలవారీగా ఈ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఎంత పని చేసినా అధికారులు దాన్ని అమలుకు చర్యలు తీసుకోవాల్సి ఉందని, నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ సహకారం ఎంతో విలువైనదని కొనియాడారు. పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు రూ.1.80 లక్షల విలువైన సోలార్ ప్యానల్స్ ను నూరు శాతం సబ్సిడీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు కరెంట్ ను కొనుక్కోకుండా సోలార్ ప్యానల్స్ ఉచితంగా అందించడంతో ఉచిత విద్యుత్తును పొందగలుగుతారు అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా



ఇబ్బంది ఉన్నప్పటికీ, మిమ్మల్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి ఆలోచనతో ఒక్కొక్క లబ్ధిదారులకు రూ.1.20 ఖర్చుచేసి ఈ పథకాన్ని అమలు చేయడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. అలాగే బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి పులి ఉషారాణి, ఆర్డిఓ ఖతిబ్ కౌసర్ భానో, టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆకాశం స్వామి, తహసిల్దార్ రాజరాజేశ్వరి, సర్పంచ్ లక్ష్మణరావు, జడ్పిటిసి ఆంజనేయులు, ఎంపీపీ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ శేషు లత, కూటమి నాయకులు ఈతకోట తాతాజీ, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పసల కొండ, సాలూరు వెంకటేశ్వరరావు, కే రామారావు, తదితర స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిల్ గేట్స్ సమావేశాన్ని తిలకిస్తున్నజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



భీమవరం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ బృందం అమరావతి పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో సోమవారం రాష్ట్ర మంత్రులు, కార్యదర్శులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని తిలకించారు.

# ఆస్థి పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

**మండలానికి రోజుకు రూ.10 లక్షలు లక్ష్యం చేసుకుని సాదించాలి**

**యూనిఫైడ్ ఫామిలీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి**



ఏలూరు, ఫిబ్రవరి, 16 ( ప్రభాత వార్త) జిల్లాలో పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి సోమవారం సాయంత్రం ఆస్థి పన్నులు వసూళ్లు, పీ4, యూనిఫైడ్ ఫామిలీ సర్వే, తదితర అంశాలపై ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పన్నుల వసూళ్లు బకాయిలు పేరుకుపోవడంపై అధికారులపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిర్ణీత గడువులోగా పన్నులు వసూలు చేయని సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలో ఆస్థి, తదితర పన్నులు బకాయిలతో సహా వసూలుకు చర్యలు తీసుకోవాలని, ప్రతీ మండలంలో రోజుకు 10 లక్షల రూపాయలు పన్నుల వసూళ్లను లక్ష్యంగా నిర్ణయించుకుని ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేయాలన్నారు. రానున్న 10 రోజులు పంచాయతీ, పురపాలక సంఘాల సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ణీత లక్ష్యాలను సాధించాలన్నారు. యూనిఫైడ్ ఫామిలీ సర్వే ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సచివాలయ సిబ్బందికి నిర్దేశించిన రోజు వారీ లక్షయాల మేర సర్వే పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పీ4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలను మార్గదర్శకులతో అనుసంధానం చేయాలని, జిల్లాలో 71 వేల 910 బంగారు కుటుంబాలకుగాను, ఇంతవరకు 24 వేల 268 కుటుంబాలను మార్గదర్శులతో అనుసంధానం చేయడం జరిగిందని, మిగిలిన 47 వేల 642 కుటుంబాలకు సంబంధించి మార్గదర్శులను గుర్తించి త్వరితగతిన అనుసంధానం చేయాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, జిల్లా పంచాయతీ అధికారి కె. అనురాధ, ఎంపిడిఓ లు, నగరపాలక సంస్థ, పురపాలక సంఘాల కమిషనర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి దిక్సూచిగా ఉండి నియోజకవర్గం - ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు

ఉండి: ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :లిఉండి నియోజకవర్గం అన్ని రంగాల అభివృద్ధిలో ముందంజలో నిలిచి రాష్ట్రానికి దిక్సూచిగా నిలవాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. రతన్ టాటా మార్గ్ పెదఅమిరం గ్రామ పరిధిలో కాళ్ల మండలం పెదమిరం ఉండి ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమీపంలో రూ.1.50 కోట్లతో విస్తరించే నాలుగు లైన్ల రహదారి పనులకు సోమవారం రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మెరుగైన రహదారులు ఉంటే విద్య, వైద్యం, వ్యవసాయ, వాణిజ్య రంగాలకు వేగవంతమైన రవాణా సౌకర్యం కలుగుతుందని అన్నారు. ఈ రహదారి నిర్మాణం ద్వారా స్థానిక ప్రజలకు చుట్టుపక్కల పొలాలు ఉన్న రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అభివృద్ధిలో అన్ని రంగాలలో ఉండి నియోజకవర్గం రాష్ట్రంలో, జిల్లాలో దిక్సూచిగా నిలవాలనే లక్ష్యంతో భవిష్యత్తులో ప్రతి ఒక్కరు కృషిచేసి భాగస్వాములు కావాలన్నారు. రైల్వే గేటు నుండి రతన్ టాటా విగ్రహం వరకు ఉన్న డబల్ రోడ్డును 4 లైన్లల రోడ్డుగా విస్తరింపచేసి, మేజర్ రింగ్ రోడ్డు భీమవరం రోడ్డుకి చేర్చడం జరుగుతుందన్నారు. మరో లింక్ రోడ్డు వివేకానంద మార్గ్ వరకు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో వాకింగ్ కి వీలుగా ఉండేలా డిజైన్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చొరవతో జిల్లాలోని ప్రతి పట్టణంలోనూ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. అభివృద్ధి కొరకు కొన్ని ఆక్రమణలు తొలగించవలసినప్పుడు ప్రజలు ఆందోళన పడకుండా మంచి మనసుతో సహకరించాలని ప్రజల సంక్షేమం కోసమే అని తెలుసుకోవాలని రాష్ట్ర శాసనసభ ఉ



పసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు సూచించారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధి ద్వారా జిల్లాలో పెట్టుబడులు పెరిగి ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇంచార్జ్ ఎస్ఇ ఏ.శ్రీనివాస్, జెఇ కె.శ్రీహరి, సర్పంచ్ డి.సోమేశ్వరరావు, రాజు, గాదిరాజు సుబ్బరాజు, చిలుకూరి బోసు రాజు, రైతులు, తదితరులు ఉన్నారు.

# ఇది ప్రజాహిత బడ్జెట్- ఎమ్మెల్యే పితాని

పెనుమంట్ర, ఫిబ్రవరి-16, ప్రభాతవార్త: ఈ నెల 14వ తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందించబడిందని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం కొమ్ముచిక్కాల తన స్వగృహంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర బడ్జెట్‌పై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి--సంక్షేమం సమన్వయంతో బడ్జెట్‌ను రూపొందించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తును పట్టించుకోకుండా వ్యవహరించిందని విమర్శించారు. గత ఐదేళ్లలో సంక్షేమం తప్ప అభివృద్ధి పనులు జరగలేదని, రహదారుల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇల్లు నిర్మించుకోలేకపోయిన పేదవారికి కూటమి ప్రభుత్వం అదనంగా రూ.50 వేల సహాయం అందించిందని చెప్పారు. ఆక్వా రైతులపై గతంలో విద్యుత్ ఛార్జీలు పెంచారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత యూనిట్ ధరను రూ.4.50 నుంచి రూ.1.50కి తగ్గించామని తెలిపారు. చేతివృత్తులు (నాయి బ్రాహ్మణులు) చేసుకునే వారికి



ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని ఆరోపిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నం కేంద్రంగా పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు అలాగే పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని వెల్లడించారు. అసెంబ్లీకి హాజరుకాకుండా వెళ్లిపోయిన వైసీపీ సభ్యులను ప్రజా సమస్యలపై చర్చించమని కోరారు. ప్రస్తుత బడ్జెట్‌పై చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆక్వా రైతుల ప్రయోజనాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ కు విజ్ఞాపన

భీమవరం టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త జిల్లాలో ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసేందుకు విచ్చేసిన రైతులు కలెక్టర్ చదలవాడ నాగరాణికి విజ్ఞాపన పత్రం అందజేశారు ఆక్వా నాన్ ఆక్వా అనే బేధం లేకుండా అందరికీ సబ్సిడీతో యూనిట్ రూపాయిన్నరకే విద్యుత్ ఇవ్వాలని కోరారు ఫిబ్రవరి నుండి కిలోకు నాలుగు రూపాయలు చొప్పున ఫీడ్ ధరలు పెంచారని అన్నారు. ముడి సరుకు ధర తగ్గినా గతంలో కిలోకు 20 రూపాయలు తగ్గించాల్సి ఉన్నా తగ్గించలేదని తెలిపారు ప్రస్తుతం ఫిష్ మీల్ ధరలు పెరిగినందున మళ్లీ ధరలు పెంచడం అన్యాయం అన్నారు ప్రభుత్వం జోక్యం చేసుకొని కిలోకు 20 రూపాయలు తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు



అమెరికా టాక్స్ పెంపు పేరుతో కిలోకు 70 వరకు ధర తగ్గించారని అయితే ఆ టాక్స్ తొలగించినా ధరలు తగ్గిం చకపోవడం రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు ఫీడ్ ప్లాంట్లు ప్రాసెసింగ్ యూనిట్లు సిండికేట్ అయి వ్యవహరిస్తున్నందున దానిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. రొయ్యల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మార్కెట్ ను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు నాసిరకం సీడ్ సమస్య ప్రస్తుతం ఈ హెచ్ పి ఉన్న తల్లి రొయ్య నుంచి సీడ్ దిగుమతి కావటం వల్ల రైతులకు నష్టపోతున్నారు అన్నారు సిఏఏ అధికారి ద్వారా సరైన పర్యవేక్షణ లేకపోవడం సమస్యను పెంచుతుంది అన్నారు.చెన్నై నుంచి వచ్చే సీడ్ పై కఠిన నియంత్రణ విధించాలని కోరారు ఫీడ్ ప్లాంట్లు, ప్రాసెసింగ్ యూనిట్లు మరియు హేచరీ యజమానులు అందరూ ప్రభుత్వ చట్టాలకు లోబడి పనిచేయాలని ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని పారదర్శక వ్యవస్థను అమలు చేయాలన్నారు. పై సమస్యలను అత్యవసరంగా పరిగణించి ఆక్వా రైతుల ప్రయోజనాల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# తిరుమలకు చాట్రాయి కోలాటం బృందం

చాట్రాయి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : చాట్రాయి కి చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కోలాట భజన బృందం తిరుమలలో కొలువై ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధికి కోలాటం నిమిత్తం వెళ్లారు. స్వామివారి సన్నిధిలో కోలాటం చేసుకునేందుకు అవకాశం ఈ బృందం దరఖాస్తు చేసుకోగా తిరుమల నుండి అనుమతి వచ్చింది. దీనితో మూడు రోజులు పాటు తిరుపతి కపిల్ తీర్థం మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో టిటిడి దేవస్థానం ఆధ్వర్యంలో సాయి గురువుతో జరిగేకార్యక్రమాలు మాడవీధుల్లో కోలాటాలు భజనలు స్వామివారి ఊరేగింపుల లో పాల్గొనేందుకు అవకాశం వచ్చింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ సాక్షాత్తు కలియుగ దైవం సన్నిధిలో కోలాటం చేయటం మా అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. స్వామివారి కరుణాకటాక్షాలు మాతోపాటు మా గ్రామానికి కూడా లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలియజేశారు.చాట్రాయి కోలాట బృందశీ



క్రమంలో సాయి గురువు, తుమ్మల జగన్, రఘుపతి రెడ్డి, నిర్మల, ప్రమీల, మా దేవి, స్వాతి, నాగలక్ష్మి, అన్విత, బద్రి లక్ష్మి, పద్మజ, ఉష 21 మంది భజన బృందం పాల్గొనేందుకు తరలి వెళ్లారు.

# తణుకులో తూకం పేరుతో వ్యాపారుల మోసాలు

తణుకు, ఫిబ్రవరి 16(ప్రభాత వార్త): తణుకులో తూకం పేరుతో వినియోగదారులను వ్యాపారులు చేస్తున్న మోసాలు వెలుగు చూస్తున్నాయి. దీంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజలు నిలువునా మోసపోతున్నారు. ఇంత జరుగుతున్నా తూనికలు, కొలతలు శాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదు. సోమవారం తణుకు ఎన్టీఆర్ పార్కు ఎదుట రామకృష్ణ చికెన్ సెంటర్‌లో వినియోగదారుడు అరకిలో చికెన్ కొనుగోలు చేశాడు. అనుమానం వచ్చి పక్కనే మరో దుకాణంలో తూకం వేయిస్తే



100 గ్రాముల తరుగుతో చేసిన మోసం బయట పడింది. కాటాలో మాత్రం 700 గ్రాములు చూపిస్తోందని వ్యాపారి చెప్పడం గమనార్హం. అయితే కాటాకు కనీసం సీళ్లు లేకుండానే విక్రయాలు చేస్తుండటంతో ఇదే తరహాలో గతంలోనూ మోసాలు వెలుగు చూశాయి. దీనిపై వినియోగదారులు ఇదేంటని ప్రశ్నిస్తే ఎవరికి ఫిర్యాదు చేసుకుంటారో చేసుకోండని దమాయించడం గమనార్హం. అయితే వ్యాపారులతో అధికారులు కుమ్మక్కు అవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వేడుకోకుంటున్నారు.

# కొత్త బడ్జెట్ సరికొత్త కలలకు పునాదిగా నిలిచింది

**- బాబు అనుభవం పవన్ ఆలోచన దిశా నిర్దేశం**
**-జగన్ విధ్వంసం నుంచి కూటమి వికాసం మొదలు**
**-ఎమ్మెల్యే నాయకర్ టిడిపి రామరాజు**

నరసాపురం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :విద్య వైద్యం వ్యవసాయ రంగాలకు సమ ప్రాధాన్యతీస్తూ అమరావతి పోలవరం ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా రాష్ట్ర బడ్జెట్ను రూపొందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన డబుల్ ఇంజన్ సర్కార్కు ఎంతో తోడ్పడ్డాయని అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ దశను మార్చే విధంగా బడ్జెట్ను ఎంతో పటిష్టంగా రూపొందించారని నర్సాపురం శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కొత్తూరు రామరాజు తో కలిసి జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు చెప్పింది చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని మరోసారి ఈ బడ్జెట్ నిరూపించింది అన్నారు. గత జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో వ్యర్థం సృష్టిస్తే కూటమి ప్రభుత్వం వికాసాన్ని అందిస్తుందని నాయక అన్నారు. పెన్షన్ పథకాల నుంచి పోలవరం డయాఫ్రం వరకు ఎన్నికల్లో చెప్పిన ప్రతి విషయాన్ని కూడా నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలు భవిష్యత్తుపై ఎన్నో ఆశలను పెంచడమే కాకుండా అపురూపమైన అమరావతిని చూడగలుగుతామని ఆ నిర్మాణాలు కళ్ళకు కట్టినట్లు చెబుతున్నాయన్నారు. రాష్ట్ర శుభోదయం కి కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగానే అరుణోదయంలా నిలిచిందన్నారు. సంక్షేమం అభివృద్ధి ఒకే విధంగా చూడడం దేశంలో అన్ని రాష్ట్రాలకు సాధ్యం కాలేదని ఇది చంద్రబాబు మోడీ పవన్ వల్ల మాత్రమే సాధ్యమైంది అన్నారు. జగన్ సర్కార్ కూల్చడాన్ని ఆశయంగా పెట్టుకుంటే బాబు సర్కార్ నిర్మాణాన్ని ఆలోచనగా అభ్యుదయంగా పెట్టుకుని ముందుకు సాగుతుందన్నారు. నీటిపారుదల రంగానికి 18 వేల కోట్లు కేటాయించడం ద్వారా ఆక్వా వరి రంగాలకు జరిగే మేలు స్పష్టమైనది అన్నారు విద్యారంగానికి 19000 కోట్లు ఇవ్వడం ద్వారా పాఠశాలల యొక్క పురోగతి సాధ్యమవుతుందన్నారు గ్రామాల్లో వికాసాన్ని చూసే విధంగా పవన్ కళ్యాణ్ ఆశించినట్లు ప్రతి పల్లెలో కొత్త కాంతిని అందించడానికి 22,911 కోట్లు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి అన్నారు. అనారోగ్యంతో బాధపడే వారికి పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ బడ్జెట్ రాష్ట్రంలోని నలుమూలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నాందిగా నిలుస్తుందని నాయకర్ తెలిపారు. క్వాంటం కంప్యూటర్ రాక ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్ను ప్రపంచంలోనే అగ్రగామిగా చూడగలుగుతామన్నారు. సమావేశంలో రామరాజు మాట్లాడుతూ గృహ నిర్మాణానికి 6300 కోట్లు కేటాయించడం ద్వారా పేదల స్వగృహకల నిజమవుతుందన్నారు. ఆక్వా రైతులకు రూపాయన్నరకే విద్యుత్ ఇచేలా 185శీకోట్లు కేటాయించడం జరిగిందన్నారు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి 51 వేల కోట్లు ఇచ్చారని ఎన్టీఆర్ భరోసా వైద్య రంగానికి 19 వేల కోట్లు మంజూరు చేయటం బడ్జెట్లో కీలకంగా నిలిచి ప్రజల యొక్క అవసరాలు తీరుస్తాయని నమ్మకం కుదిరింది అన్నారు. . ముఖ్యంగా అమరావతి రాజధాని అభివృద్ధి మరియు పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతికి



ప్రత్యేక నిధులు కేటాయించడం రాష్ట్ర భవిష్యత్తుకు దృఢమైన పునాది వేస్తుందని అన్నారు.రైతులకు మేలు చేసే పథకాలకు పెద్దపీట వేయడం ద్వారా వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని, ఈ బడ్జెట్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా సమగ్రంగా రూపొందించబడిందని తెలిపారు. ఈ బడ్జెట్ సమర్థవంతంగా అమలు చేస్తే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందన స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోందని కొనియాడారు.ఈ సమావేశంలో టిడిపి ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, జనసేన పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, నిప్పులేటి తారక రామారావు బందేల ఎలీషా, భారతి సురేష్, బొమ్మిడి సూర్యకుమారి, కొప్పాడ కృష్ణవేణి, తోట అరుణ, దేశినీడి గంగాధర్ మరియు కూటమి నాయకులు మరియు పార్టీ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్

**-జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.**

భీమవరం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :కొత్తపల్లిలో నూతనంగా ఏర్పాటు కానున్న సబ్ స్టేషన్ కారణంగా రైతుల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకునేందుకు కలెక్టరేట్ పి జి ఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన విద్యుత్ శాఖ అధికారులు, తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు, మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు అధికారులతో కలిపి రైతులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. గణపవరం మండలం కొత్తపల్లిలో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కారణంగా భీమవరం నుండి కొత్తపల్లి వరకు నూతన విద్యుత్ టవర్లు, లైన్లు ఏర్పాటుతో భూమి నష్టపోతున్న రైతుల అభ్యంతరాలు, అభిప్రాయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంకు భీమవరం, ఉండి, పాలకోడేరు, గణపవరం మండలాల నుండి హాజరైన రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. పంట పొలాలు మీదుగా విద్యుత్తు లైన్లు వెళ్లడం ద్వారా భూమి వ్యాల్యూ తగ్గుతుందని రైతులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సాధ్యమైనంత వరకు రైతులకు ఎక్కువ నష్ట పరిహారం అందించాలని జాయింట్ కలెక్టర్ ను కోరారు. ఈ




సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ టవర్లు వేసే స్థల విస్తీర్ణం, విద్యుత్తు లైన్ల మార్గానికి ప్రభుత్వం నియమ, నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. భీమవరం, ఉండి, పాలకోడేరు, గణపవరం మండలాలలోని 11 గ్రామాల ద్వారా నూతన విద్యుత్ టవర్లు వేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి కొత్త విద్యుత్ ప్రాజెక్టు రావడం ద్వారా జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు. సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, భీమవరం, ఉండి, గణపవరం, పాలకోడేరు మండలాల తహసిల్దారులు, వివిధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ లో ఐదు పతకాలు సాధించిన నాగబాబు



భీమవరం టౌన్, ఫిబ్రవరి 15 : ప్రభాతవార్త : మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ జిల్లా గోకలపూర్ లో 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగిన 45వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ మీట్ లో మొత్తం 5 విభాగాలనందు పాల్గొని ఏకంగా ఐదు పతకాలు సాధించారు పశ్చిమగో దావరి జిల్లా భీమవరం పట్టణానికి చెందిన యాతం నాగబాబు. తద్వారా ఆయన భీమవరానికే కాక రాష్ట్రానికే జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిపెట్టారు. అంతేకాక 2026 మార్చిలో థాయిలాండ్ లో జరుగనున్న ప్రపంచ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఆయన సాధించిన ఐదు పతకాల వివరాలు : 800 మీటర్ల పరుగు పందెం నందు మొదటి స్థానం (బంగారు పతకం) 1500 మీటర్ల పరుగు పందెం నందు మొదటి స్థానం (బంగారు పతకం) 400 మీటర్ల పరుగుపందెం నందు రెండవ స్థానం (వెండి పతకం) 4ఐ400 మీటర్ల రిలే పరుగు పందెం నందు రెండవ స్థానం (వెండి పతకం) 4ఐ100 మీటర్ల రిలే పరుగు పందెం నందు మూడవ స్థానం (కాంస్య పతకం) మొత్తం రెండు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకం సాధించారు. ఈ జాతీయ అథ్లెటిక్స్ లో దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల నుంచి 3,400 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఒకేసారి ఐదు పతకాలతో మధ్యప్రదేశ్ లో 3400 మంది అథ్లెట్స్ మధ్య మెరిసిన యాతం నాగబాబు భీమవరంలోని ఓ సాధారణ పౌరుడు కాదు, ఓ బాధ్యత గల అధికారి. పశ్చిమగోదావరి జిల్లాకేంద్రం భీమవరంలో వైద్య ఆరోగ్యశాఖ నందు జిల్లా ఉప మలేరియా అధికారిగా పనిచేస్తున్నారు ఐదు పతకాలు సాధించిన యాతం నాగబాబును సహోద్యోగులు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందిస్తున్నారు.

## రుద్రంకోట ఫ్రెండ్స్ ఆటో యూనియన్
### ఆధ్వర్యంలో దహన ఖర్చులు అందజేత



వెలేరుపాడు, ఫిబ్రవరి 16(ప్రభాత వార్త): వేలేరుపాడు మండలంలోని రుద్రంకోట ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రుద్రంకోట గ్రామానికి చెందిన ఆటో సభ్యుడు గుండారపు సాయిబాబు సోమవారం ఉదయం అనారోగ్య రీత్యా కాలం చేయటం జరిగినది. అందుకు రుద్రం కోట ఫ్రెండ్స్ ఆటో యూనియన్ సభ్యులు కలిసి 6,500 రూపాయలు దహన ఖర్చు నిమిత్తం అందజేయటం జరిగినది. ఈ కార్యక్రమం లో రుద్రంకోట ఫ్రెండ్స్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలి
### --జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



భీమవరం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ బి. శివన్నారాయణరెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు అధికారి వై. దోసిరెడ్డి, జిల్లా సర్వే అధికారి కె. జాషువా, డిపిఓ ఎం. రామనాథరెడ్డి, జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులకు నే రుగా తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. కొన్ని ప్రధాన సమస్యలపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నేరుగా ఆర్డీవోలు, తహసిల్దార్లతో వెబ్ఎక్స్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

## మండల సమాఖ్య ఏపిఎం వేధింపులపై ఫిర్యాదు



వీరవాసరం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : మండల సమాఖ్య నందు ఎపీఎంగా వ్యవహరిస్తున్న జ్యోతిరాణి నిర్లక్ష్య ధోరణి ఆర్థిక వేధింపులు అక్రమ తొలగింపులు అవినీతి వసూళ్లపై తమను ఇబ్బందుల పాలు చేస్తున్నట్లు వివో ఏలు సోమవారం భీమవరం లోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఏపీఎం వరద బాధితుల సహాయము నిమిత్తం ప్రతి వివో ఏ నుండి డబ్బు వసూలు చేసి (మూడు లక్షల పైచిలుకు) మండల సమాఖ్యకు బదిలీ చేస్తే సదరు పైకం ప్రభుత్వానికి అందజేలేదని ఆరోపించారు ఎవరికి సమాధానం చెప్పకుండా మాయం చేసినట్లు పేర్కొన్నారు. 8 మందిని ఎం ఈ డి సీఆర్పీలుగా ట్రైనింగ్ కి హైదరాబాద్ పంపితే వారికి వచ్చిన జీతం నుండి 10,000 ఇమ్మని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఈ విషయంలో నిరాకరించి నందున కొణితివాడ సిఆర్పి బి కవితను, ఉత్తర పాలెం సిఆర్పి ఎంఉమామహేశ్వరిని ట్రైనింగ్ పొందారని కూడా చూడకుండా తొలగించినట్లు, ఒక్కొక్క వివో ఏ నుంచి 20000 వసూలు చేసి కూడా తనకు కొంచెం అమౌంట్ ఇప్పించాలని చాలా అత్యవసర పరిస్థితిలో ఉన్నట్లు చెబుతున్నారన్నారు సిపేలు ఎదురు తిరిగారని ఎంపీపీలకు స్త్రీ నిధి అప్లికేషన్లకు సంతకాలు పెట్టకుండా బయోమెట్రిక్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని విజ్ఞాపనలో పేర్కొన్నారు.

## పీఎం శ్రీ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్ శిక్షణా తరగతులు.



లింగపాలెం మండలం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : ప్రతి పాఠశాలలో 12 నుండి 32 మంది బాలురు స్కౌట్స్ గ్రూపును, 12 నుండి 32 మంది బాలికలతో గైడ్ గ్రూపును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని లింగపాలెం మండల విద్యాశాఖ అధికారి జంగం రవీంద్ర చెప్పారు. లింగపాలెం మండలంలోని 8 ప్రభుత్వ, 7 ప్రైవేటు ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు స్కౌట్స్, గైడ్స్ లో శిక్షణ తరగతులను రంగాపురం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో (పీఎం శ్రీ) నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జంగం రవీంద్ర మాట్లాడుతూ స్కౌట్, గైడ్స్ శిక్షణ ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను దేశభక్తిని, సేవా తత్పరతను పెంపొందించడానికి అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా స్కౌట్(బాయ్స్ ) సంబంధించి రంగాపురం పాఠశాల స్కూల్ అసిస్టెంట్ టీచర్ సందీప్, బాలికల స్పెషల్ ఎడ్యుకేషన్ గైడ్ గా కె. గోకవరం జెడ్ పి హెచ్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ మేకల లక్ష్మి వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటరత్నం, సి ఆర్ పి సునీత, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష హోదా ఇచ్చేది ప్రజలే కదా...

**జగన్ అసెంబ్లీలో అడగడం విడ్డూరం..**
**పుష్కరాలు నాటికి ప్రజా సమస్యలు పరిష్కారం..**
**ఎమ్మెల్యే నాయకర్**



నరసాపురం-ప్రభాతవార్త : అధికారమైన ప్రతిపక్షమైన ఇంట్లో కూర్చోబెట్టినా అది ప్రజలు చేసే పనేనని జగన్ ఈ విషయాన్ని విస్మరించి అసెంబ్లీలో అడగడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా అసెంబ్లీ ఎలా ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నరసాపురం పట్టణ సమస్యలు రాబోయే పుష్కరాల్లో కార్యాచరణ అభివృద్ధి పనులు తదితర అంశాలపై మాట్లాడారు. పుష్కరాల గురించి సమగ్ర ప్రణాళిక ఉందని నిధులు వస్తాయని పనులు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో పంచాయతీ రోడ్లకు అరవై కోట్లు ఆర్ అండ్ బి రోడ్లకు 31 కోట్లు మంచినీటి పథకాలకు 54 కోట్లు వచ్చాయని పనులు జరుగుతున్నాయి అన్నారు. పట్టణంలో చెత్త వేసే సమస్య తీవ్రంగా ఉందని అందువల్ల చెత్త వేయడానికి భూమి సమస్యలను త్వర లోనే పరిష్కరిస్తామన్నారు. కంపోస్ట్ యార్డ్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆక్వా యూనివర్సిటీకి 20 కోట్ల రూపాయలు మంజూరయ్యారని తెలిపారు. పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి కాగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో దీపం పథకానికి 260 కోట్లు స్త్రీ శక్తి పథకానికి 1420 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ కింద 92,000 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని బడ్జెట్లో వచ్చిన ప్రతిపాదన ద్వారా రాష్ట్రం మరింత పురోగతిని సాధిస్తుందన్నారు. టిడిపి ఇన్చార్జ్ పొత్తూరు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం
### డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు



కాళ్ళ, ఫిబ్రవరి16( ప్రభాతవార్త) :గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు దాట్ల వెంకట రామరాజు అభినందనీయులని డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణంరాజు అన్నారు. మండలంలోని కాళ్ళకూరు భీమేశ్వర స్వామి దేవాలయంలో వెంకటరామరాజు సహకారంతో నిర్మించిన యాగశాల, సమావేశ మందిరం లను ఆయన ప్రారంభించారు. పదిమంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు బియ్యం పంపిణీ చేశారు. డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి తో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేయడమే కాక పేదలకు వస్తువులు పంపిణీ చేస్తున్న వెంకటరామరాజు సేవలు కొనియాడారు. మాజీ ఎంపీపీ వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు మాట్లాడుతూ శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎన్నో సేవలు చేస్తున్న దాట్ల రామరాజుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటరామరాజు మాట్లాడుతూ4 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం శివరాత్రికి అన్న సమారాధన నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సాదు శ్రీదేవి శ్రీనివాస్, దేవాలయ చైర్మన్ రామ్మూర్తి రాజు, అడ్డాల శివరామరాజు, అడ్డాల నాగరాజు, ప్రణవమూర్తి రాజు, రామకృష్ణంరాజు, దేవాలయ కార్యనిర్వాహణాధికారి కూచంపూడి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో శ్రీహర్ష టాపర్



నరసాపురం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : చదువుల సరస్వతికి కొలువైన నరసాపురంలో పలువురు విద్యార్థులు ఎప్పటికప్పుడు రికార్డులు సృష్టిస్తూ పట్టణానికి పేరు తెస్తున్నారు సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీహర్ష 99.905 మార్కుల శాతంతో ముందు నిలిచాడు. కుమ్మరి పురుగు లోకేష్ శ్రీ హర్ష హెడ్మాస్టర్ సుబ్బారావు రాజేశ్వరి దంపతుల కుమారుడు. ఈ సందర్భంగా పలువురు శ్రీహర్షను అభినందించారు.

## ఊరేగింపుతో బయలుదేరిన శివపార్వతులు
### - కోలాహలంగా కోలాటం



చాట్రాయి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : శివరాత్రి సందర్భంగా అనేక విశేష పూజలు అందుకున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి పార్వతి మాత ఊరేగింపు సోమవారం చాట్రాయి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా చాట్రాయి లో వేంచేసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం ఆదివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో స్వామివారు ప్రధాన రహదారులలో ఊరేగింపుతో వచ్చి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు శివపార్వతులను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కోలాటం నిర్వహించగా కోలాహలంగా జరగ్గా భక్తులు అలరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోళ్ళ సురేష్, గోళ్ళ కృష్ణ , గోళ్ళ గురునాథరావు,రామకృష్ణ,కృష్ణ బాబు, సుందర్, విశ్వేశ్వరరావు, వీసం ఆంజనేయులు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని జనార్ధనవరం గ్రామంలో ఏం చేస్తున్నా శ్రీ జనార్ధనేశ్వర స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓం నమశ్శివాయ నామస్మరణతో పురవీధులలో ఊరేగించారు.

## నల్ల బ్యాడ్జీలతో విఆర్వోల నిరసన



అత్తిలి,ఫిబ్రవరి 16( ప్రభాత వార్త )గ్రామ రెవెన్యూ అధికారుల రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు అత్తిలి తాసిల్దార్ కార్యాలయం వద్ద మండల గ్రామ రెవెన్యూ అధికారులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ స్థాయిలలో అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల గ్రామ రెవెన్యూ అధికారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీఆర్వోల సమస్యలను పరిష్కరించాలని గతంలో ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశామని తెలిపారు. అయినా ఎటువంటి ఫలితం కనిపించలేదన్నారు. జనవరి 12 నుండి వరకు వర్క్ టూ రూరల్ పనిచేయాలని నిర్ణయించినప్పటికీ ప్రభుత్వం సెలవు దినాల్లో సైతం వీఆర్వోల చేత పనులు చేయించుకోవడం వల్ల తీవ్ర ఒత్తిళ్లకు గురవుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం హయాం లో జరిగిన రీ సర్వే లోపాలను సరిచేసి ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించినప్పటికీ ఉన్నతాధికారులు తగు సమయం ఇవ్వక పోవటం తో వీఆర్వోలు మరలా తప్పులు చేస్తున్నారని తెలిపారు. వీఆర్వోలకు తగు సమయం కేటాయించి లోపాలు లేకుండా విధులు నిర్వహించేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వీఆర్వోల సంఘం అధ్యక్షుడు భూపతి రాజు రవీంద్ర వర్మ,మండల సర్వేయర్లు, సహాయకులు, వీఆర్వోలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాటన్, ఎన్టీఆర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలి



అత్తిలి/ పెంటపాడు ఫిబ్రవరి 16( ప్రభాత వార్త)సహకార సంఘాల వద్ద వద్ద కాటన్, ఎన్టీఆర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు పాతూరి రాంప్రసాద్ చౌదరి కోరారు. ధవళేశ్వరం వద్ద గోదావరి నది పై ఆనకట్ట నిర్మాణం చేసి సాగు నీరు అందచేసిన సర్ ఆర్థర్ కాటన్ దొర, ముఖ్యమంత్రి గా సింగల్ విండో వ్యవస్థ, డెల్టా ప్రాంతానికి రెండు పంటలకు సాగునీరు అందించడం,మెట్ట ప్రాంతం లోని హార్స్ పవర్ 50 రూపాయలకే విద్యుత్ ఇవ్వడం వంటి కార్యక్రమాలు స్వర్గీయ నందమూరి తారక రామారావు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ని భీమడోలు వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల కోరుమిల్లి సొసైటీ చైర్మన్ వల్లూరి సాయి రమేష్,కోరుమిల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పిచ్చుకల వెంకటేశ్వరరావు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ సభ్యులు పెద్దిరాజు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ సారధ్యంలో విద్యావ్యవస్థ బలోపేతం

- **20 నెలల్లోనే రూ. 2800 కోట్లు చెల్లించిన కూటమి**
- **తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి**
- **లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విద్యార్థులు**



తణుకు, ఫిబ్రవరి 16(ప్రభాత వార్త): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడి వారి భవిష్యత్తును పణంగా పెట్టారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు. రాష్ట్రంలో పేద, మధ్య, దిగువ తరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు గత ప్రభుత్వం చేసిన నిర్వాకంతో వారి భవిష్యత్తుకు ఎన్నో ఆటంకాలు గలిగాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించేందుకు జీవో జారీ చేయడం పట్ల విద్యార్థులు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో కలిసి సోమవారం తణుకులో మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేద, మధ్య, దిగువ తరగతి విద్యార్థులు వారి చదువులకు ఆటంకం కలుగకూడదనే ఉద్దేశంతో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసింది అని చెప్పారు. గత ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి ఫీజు రియంబర్స్మెంట్ రూ. 4200 కోట్ల బకాయిలు జగన్మోహన్ రెడ్డి పెట్టారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 20 నెలల కాలంలో రూ. 2800 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించారని చెప్పారు. ఈ నెలలోనే రూ. 1200 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించడానికి కూటమి ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి కేవలం బటన్ నొక్కుడు పిచ్చితో అనేకమంది విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టారని ఆరోపించారు. 2014 నుంచి 2019 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని ఒక క్రమ పద్ధతిలో నడిపి ఎక్కడ బకాయిలు లేకుండా దాదాపు 15 నుంచి 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేకమంది విద్యార్థులకు కోత పెట్టి కేవలం 9.50 లక్షల మందికి మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి అర్హులు అని చెప్పి అనేకమంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని విమర్శించారు. రాజకీయాల కోసం బటన్ నొక్కుడు, రంగుల పిచ్చితో విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టారని అన్నారు. గతంలో కళాశాలలకు చెల్లించే ఫీజు రియంబర్స్మెంట్ రాజకీయాలకు వాడుకునేందుకు రాజకీయంగా లబ్ధి పొందాలననే దురాలోచనతో తల్లుల ఖాతాల్లో ఫీజు రీయింబర్స్మెంట్ వేస్తున్నానని చెప్పి అస్తవ్యస్త విధానాలతో విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో ఫీజు రియంబర్స్మెంట్ కు సంబంధించి ఐదు సంవత్సరాల్లో ఇవ్వాల్సి ఉండగా కేవలం 16 నెలలు చెల్లించి నాలుగు సంవత్సరాలు బకాయిలు పెట్టారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో బకాయిలను చెల్లించే బాధ్యత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాధ్యతగా తీసుకుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రకటనల పిచ్చితో సొంత పేపర్లకు పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చి అనేక వర్గాలకు అన్యాయం చేశారని విమర్శించారు. లోకేష్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. గత ప్రభుత్వంలో ఫీజు రీయింబరట?స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో అనేకమంది విద్యార్థులు ఆర్థికంగా నష్టపోయారని ఎమ్మెల్యే రాధాకృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో తణుకు ఏఎంసీ ఛైర్మన్ కొండేటి శివ, చేనేత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వావిలాల సరళాదేవి, నాయకులు గోపిశెట్టి రామకృష్ణ, పెద్ద సంఖ్యలో విద్యార్థులతో పాటు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమం-అభివృద్ధి దిశగా రాష్ట్ర బడ్జెట్
### ఎమ్మెల్యే పితాని



పెనుమంట్ర, ఫిబ్రవరి-16, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమం--అభివృద్ధికి తోడ్పడుతుందని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మండలంలోని కొమ్ము చిక్కాల టిడిపి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రాష్ట్ర బడ్జెట్పై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అప్పు దొరికితే చాలు అన్న ధోరణితో వ్యవహరించిందని, కోట్లాది రూపాయల అప్పులు చేసి రాష్ట్ర ఖజానాకు గండి కొట్టిందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నదని చెప్పారు. రాబోయే పుష్కరాల కోసం అంచనాలు సిద్ధం చేశామని, ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణానికి రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించే ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అమరావతి రాజధానిని మూడు ముక్కలుగా చేయడం వల్ల రాష్ట్రానికి నష్టం జరిగిందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. వాలంటీర్ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకున్నారని ఆరోపించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ కల్తీ అంశంపై పూర్తి స్థాయి విచారణ జరగాలని డిమాండ్ చేశారు.

## నులిపురుగుల నివారణ కోసం రాష్ట్ర అధికారుల పర్యటన



అత్తిలి,ఫిబ్రవరి 16 (ప్రభాత వార్త )నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మీటర్నల్,చైల్డ్ డెవలప్మెంట్ హెల్త్ స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శిరీష, డాక్టర్ కిషోర్ అత్తిలి బాలుర హాస్టల్ ,బాలికల పాఠశాల ను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలో ప్రతి తరగతి గదిలో వీడియోలు కరపత్రాలు ప్రదర్శించాలని కోరారు. చేతులను శుభ్రంగా ఉంచుకోవడం వ్యక్తిగత శుభ్రత, మధ్యాహ్న భోజన పథకం తయారు చేసేవారు, వడ్డించే వారు శుభ్రత పాటించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాట్ల ద్వారా నులిపురుగుల నివారణ అవుతుందని చెప్పారు. వారి వెంట డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ జి .ప్రమీల దేవి ,జి . అమ్మాజీ , పద్మావతి ,రమాదేవి, జె ఎస్. గనిరాజు పాల్గొన్నారు.

## భక్తుల ఆనందోత్సవహేల రథోత్సవాలు



భీమవరం టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :మహాశివరాత్రి మహోత్సవాలలో భాగంగా సోమవారం స్వామి వార్ల రథోత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. భీమవరం పట్టణంలోని సుదీర్ఘ చరిత్ర కలిగిన భీమేశ్వర స్వామి ఆలయం, గునుపూడి లోని సోమేశ్వర జనార్ధన స్వామి ( పంచా రామ క్షేత్రం) ఆలయాల్లో స్వామి వార్ల గ్రామోత్సవాలు జరిగిన అనంతరం భక్తుల ఆనందోత్సవాల మధ్య రథోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. దారి పొడవునా స్వామి దర్శనంతో పులకించిన భక్తులు హారతులిస్తూ, పూలు పండ్లు సమర్పిస్తూ స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. రథయాత్రలో పాల్గొన్న యువత రథం లాగేందుకు, స్వామి భక్తిని చాటుకునేందుకు పోటీలు పడ్డారు. మేళ తాళాలతో, బాణాసంచా పేలుళ్లతో శివ హోం నినాదాలతో సాగిన రథోత్సవాన్ని భక్తులు కనులారా వీక్షించారు. సోమేశ్వరాలయ కార్య నిర్వహణ అధికారి రామకృష్ణంరాజు ఆలయ చైర్మన్ బంగారు రాజు పాలకవర్గ సభ్యులు, భీమేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి తోట శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ గనిరెడ్డి త్రినాథ్, పాలకవర్గ సభ్యుల పర్యవేక్షణలో ఎటువంటి అంతరాయం లేకుండా రథోత్సవాలు ముగిశాయి. మంగళవారం జరగనున్న తెప్పోత్సవంతో శివరాత్రి మహోత్సవాలు ముగియనున్నాయి . భక్తులు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు ప్రజలు సహకరించాలని ఆయా దేవాల యాల పాలకవర్గాలు విజ్ఞప్తి చేశాయి.

## రత్నాస్ డెంటల్ హాస్పటల్ వారిచే మెగా మెడికల్ డెంటల్ క్యాంప్



పెనుమంట్ర, ఫిబ్రవరి-16, ప్రభాతవార్త: :మండలంలోని మార్టేరు వివేకానంద పాఠశాల నందు సోమవారం ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెనుగొండ రత్నాస్ డెంటల్ హాస్పటల్ వారిచే మెగా మెడికల్ డెంటల్ క్యాంప్ నిర్వహించడం జరిగినది. ఈ క్యాంపను ఆలమూరు ఉప సర్పంచ్ కొవ్వూరి సత్తిరెడ్డి ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు డా. మేడపాటి మురళి జోగి రెడ్డి ఎండిఎస్ డాక్టర్ మేడపాటి శాలిని రెడ్డి ఎండిఎస్, డా. కిందేడ ధనశ్రీ జ బిడియస్ తదితరులు వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరం నందు సుమారు 600 మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ టెక్నాలజీతో పనిచేసే డెంటల్ రోబోట్ సహాయంతో డిజిటల్ స్కానింగ్ చేసి అవసరమైన వారికి ఉచితముగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సత్తి సుబ్బన్న రెడ్డి మాట్లాడుతూ పిల్లలు తమ యొక్క దంతాలు పట్ల చాలా శ్రద్ధతో బ్రష్ చేసుకోవాలని పళ్ళను ఇప్పటి నుంచే మంచి సంరక్షణ గా ఉంచుకోవాలని సూచించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన కొవ్వూరి సత్తి రెడ్డి మాట్లాడుతూ ఈ క్యాంపును నిర్వహించిన వివేకానంద స్కూల్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, ట్రెజరర్ సత్యనారాయణ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ మురళి శ్రీనివాసరెడ్డి వివేకానంద స్కూల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్నా సాంకేతిక కారణాలతో మంజూరు కానీ పింఛన్లు

అత్తిలి, ఫిబ్రవరి 16( ప్రభాత వార్త ) అర్హత గల వారందరికీ ఎన్ టి ఆర్ సామాజిక పింఛన్లు మంజూరు చేస్తామని ఒక పక్కన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నా సాంకేతిక కారణాలతో తమకు పింఛన్లు మంజూరు కావడం లేదని కొందరు ఆందోళన చెందుతున్నారు. గతంలో తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో తమకు పింఛన్లు అందజేసే వారని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ కారణాలతో కొందరు పింఛన్లు రద్దు చేశారు. అదే సమయంలో కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి అయితే వారి పింఛన్లు సైతం రద్దు చేశారు. అయితే కుటుంబ సభ్యులు ఎవరైనా ఉద్యోగి అయినప్పటికీ వారు వేరేగా మ్యాపింగ్ అయితే వారి పింఛన్లు కొనసాగాయి. కుటుంబ సభ్యులలో ఎవరైనా ఉద్యోగిగా ఉంటూ వేరేగా నిరసిస్తున్నప్పటికీ హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో కలిసి ఉన్నట్లు చూపించడం తో తమకు పింఛన్లు మంజూరుకావటం లేదని ఆందోళన చెందుతున్నారు. వేరేగా ఒంటరిగానే నివసించే వారిని కుటుంబ సభ్యుల నుండి విడదీసి పింఛన్ల మంజూరు చేయాలని కోరుతున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.